క్లుప్తంగా

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిబిరం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

గోదావరిఖనిటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో సోమవారం ఉచిత కంటి శస్త్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన శిబిరంలో దాదాపు 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 42 మందిని కంటి శస్త్ర చికిత్సకు రేకుర్తి బస్సులో పంపించారు. స్ఫూర్తి రీజనల్ చైర్మన్ వాలెటి సంపత్‌రావు, మోదుంపురం వెంకటేశ్వర్లు, నార్ల ప్రసాద్, మామిడిపల్లి శ్రీధర్, కోడాటి ప్రవీణ్, జయప్రకాశ్‌చౌడ, శేగంటి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక


అధ్యక్ష, కార్యదర్శులను సన్మానిస్తున్న సభ్యులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆటో డ్రైవర్స్ చౌరస్తా వన్ అడ్డా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తానిపర్తి గోపాల్‌రావు, గౌరవ సలహాదారులుగా దయానంద్ గాంధీ, ముఖ్య సలహాదారులుగా గౌస్‌పాషా, ఈర్ల అయిలయ్య, అధ్యక్షుడిగా మారుపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గోశిక చందర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గడ్డం దేవేందర్, వైస్ ప్రెసిడెంట్‌గా సాంబయ్య, దేకా రవి, కొమ్ము దేవేందర్, కోశాధికారిగా మాదరబోయిన సతీశ్, జాయింట్ సెక్రటరీలుగా ఒంటేరు ప్రసాద్, అల్లాడి లక్ష్మణ్, లాయకత్, జావిద్, అబ్బు, ఆర్గనైజర్‌గా అశోక్, శివ, ఓదెలు, యూసూఫ్, సదానందం, సభ్యులుగా ప్రభాకర్, రమేశ్, శ్రీహరి ఎన్నికయ్యారు.

పెద్దపల్లిరూరల్: ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా పోగుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇర్ఫాన్, కోశాధికారిగా అల్లం సతీశ్ ఎన్నికయ్యారు.

పెద్దపల్లిరూరల్: పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా కర్రు సురేశ్, ప్రధాన కార్యదర్శిగా గండు కృష్ణమూర్తి, అసోసియేట్ అధ్యక్షుడిగా రాజమౌళి, గైని రమేశ్, స్వరూప, ఉపాధ్యక్షులుగా సదానందం, శ్రీధర్, రవి, నాగరాజు, రమేశ్, కోమల, కార్యదర్శులుగా రాజేశం, శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, కనకతార ఎన్నికయ్యారు.

కాల్వశ్రీరాంపూర్: యూఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శిగా రాగమల్ల సురేశ్‌ను నియమించినట్లు రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి ప్రకటనలో తెలిపారు.

కార్మికులకు రెయిన్ కోట్స్ పంపిణీ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ పురపాలక సంఘం పరిధిలో పని చేస్తున్న మున్సిపల్ కార్మికులకు రేయిన్ కోట్స్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అందజేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసముండొద్దని సూచించారు. పట్టణంలోని గాంధీనగర్, గడిమహల్‌తోపాటు పలు ప్రాంతాల్లో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను మున్సిపల్ సిబ్బంది, ప్రత్యేక అధికారులు గుర్తించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, మేనేజర్ అలీమొద్దీన్ పర్యటించారు. వార్డు కౌన్సిలర్ అనుమాల అరుణ, బాబురావు, నిషాద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత


సర్టిఫికెట్లు అందిస్తున్న లావణ్య

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ గౌతమిరూరల్ డెవలప్‌మెంట్, ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గంలో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సోమవారం ట్రస్ట్ నిర్వాహకురాలు సోమారపు లావణ్య సర్టిఫికెట్లను అందజేశారు. శిరీష, లక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండి సేవ చేయాలి


ప్రభుత్వాసుపత్రికి నీటి ట్యాంకును అందిస్తున్న రవిచంద్రన్

సుల్తానాబాద్: ప్రజలకు అందుబాటులో ఉండి వాసవి వనిత క్లీన్ క్లబ్ సేవలు చేస్తోందని అంతర్జాతీయ వాసవి వనిత క్లీన్ క్లబ్ అధ్యక్షుడు రవిచంద్రన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ప్రభుత్వ ఆసుపత్రికి 1,000 లీటర్ల నీటి ట్యాంక్ బహూకరణ, పేద మహిళలకు చీరలు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. జంద్యం మాధవి, జంధ్యం మధుకర్, అల్లెంకి లింగమూర్తి, బాదం వాణి, యాంసానీ రమాదేవి, జైశెట్టి సుమ, అరుణ, కవిత, సభ్యులున్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి


రామగుండం: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..


సుల్తానాబాద్‌లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసిన అన్నయ్యగౌడ్ తదితరులు


ఎలిగేడులో పండ్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ అభిమానులు

రామగుండం: దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను సోమవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. రామగుండంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ కౌన్సిలర్ ఇసంపెల్లి అంజులు, సలీంబేగ్, మహ్మద్ ఉస్మాన్‌షరీఫ్, ముజాహిద్ తదితరులున్నారు.

సుల్తానాబాద్: వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాల్సిన అవసరముందని ఉమ్మడి జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, అంతటి పుష్పలత అన్నారు. మండల కేంద్రంలోని ఆయన గృహంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. పలువురు పాల్గొన్నారు.

ఎలిగేడు: బస్టాండ్ ఆవరణలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ అభిమానులు మామిడాల రమేశ్‌నేత, తాటిపల్లి సతీశ్‌బాబు, కవ్వంపల్లి నారాయణ, బోయిని సుమన్ తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, నాయకులు జక్కుల దామోదర్‌రావు, మార్క రాజు, రాజరెడ్డి, రాములు, రాజేశం, సారయ్యనాయక్, మహేశ్, రాకేశ్, కుమార్, ప్రశాంత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.


కేశనపల్లిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

రామగిరి: సెంటినరీకాలనీ శ్రీపాదభవన్‌లో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య మాట్లాడారు. మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, నాయకులు కాటం సత్యం, గంట వెంకటరమణారెడ్డి, బండారి సదానందం, ఆరెల్లి కొంరయ్య, ముస్త్యాల శ్రీనివాస్, మోత్కురి అవినాశ్, సిద్దం రాంనారాయణ, గోట్టెముక్కుల మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడు వైనాల రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్‌రావు, బొల్లంపెల్లి తిరుపతిగౌడ్, భూస తిరుపతి, అనవేన సది, బొజ్జ సతీశ్, కొలిపాక రాజయ్య, మద్దూరి ఓదెలు, గడ్డం మధునయ్య, శ్రీనివాస్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం: కేశనపల్లిలో కాంగ్రెస్ మండల నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం మాట్లాడారు.


యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న నాయకులు


రామగిరి: నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


కమాన్‌పూర్‌లో నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కురుస్తున్న వాన.. తప్పని తిప్పలు

ఓదెల: ఓదెలలో వరుసగా కురిసిన కుండపోత వర్షానికి మండల ప్రజలకు ఇబ్బందులు తప్పటం లేదు. సోమవారం ఓదెలలో రైల్వే అండర్ బ్రిడ్జిలో మురుగు నీరు నిండటంతో.. పొత్కపల్లి, కొమిర, ఓదెలకు వెళ్లే ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కొలనూర్ గ్రామం నుంచి ఓదెలకు వెళ్లే రహదారిలో కల్వర్టు పైనుంచి వర్షం నీటి ప్రవాహంతో రాకపోకలు బందయ్యాయి. పంటపొలాలన్నీ వరద ప్రవాహానికి కొట్టుకుపోవటంతో రైతులు నష్టపోయారు. కొలనూర్ నుంచి కాల్వశ్రీరాంపూర్ వైపునకు వెళ్లే రహదారి కోతకు గురి కావటంతో.. ప్రమాదాలకు నిలయంగా మారింది. మానేరు ప్రవహించటంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పొత్కపల్లి ఎస్సై అశోక్‌రెడ్డి, అధికారులు అప్రమత్తం చేశారు.


ఓదెలలో నిండిన రైల్వే అండర్ బ్రిడ్జి

గృహోపకరణాలు దగ్ధం

కొలనూర్ గ్రామంలో పిడుగుపాటుకు పలు ఇళ్లలోని గృహోపకరణాలు దగ్ధమయ్యాయి. మసీదు సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు పడటంతో మంటలు లేచాయి. సిరిశేటి సత్తిబాబు, సంపత్, బండారి అయిలయ్య, అమర్‌కు చెందిన ఫ్యాన్లు, టీవీలు దగ్ధమయ్యాయి. స్ట్రీట్ లైట్లు కాలిపోవటంతో అంధకారం నెలకొంది.

ఉధృతి తగ్గని హుస్సేన్‌మియా వాగు

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో వర్షం కొంతమేర తగ్గినా.. వరద ఉధృతి మాత్రం తగ్గలేదు. పెద్ద చెరువుకు వరద కొనసాగుతుండడంతో.. హుస్సేన్‌మియా వాగు నిండుగా పారుతోంది. జూలపల్లి వద్ద ఉన్న వంతెన పైనుంచి నీరు ప్రవహిస్తుండగా.. వడ్కాపూర్, ధూళికట్ట మధ్య రెండు రోజులుగా వంతెన మునిగి ఉండి రాకపోకలు నిలిచిపోయాయి. చీమలపేట, తెలుకుంట గ్రామాల మధ్య రామప్ప చెరువు మత్తడి దూకగా.. కల్వర్టు మునిగి రోడ్డుపై నీరు పారుతోంది. ఈదులకుంట, కొత్తకుంట మత్తళ్ల నుంచి అలుగులు పారుతుండడంతో.. పొలాలు నీటమునిగే ఉన్నాయి. ముసురుతో వ్యవసాయ పనులు సాగలేదు.


జూలపల్లి వద్ద హుస్సేన్‌మియా వాగు వంతెనపై వరద నీరు

కూలిన ఇల్లు

వెంకట్రావుపల్లెలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి కన్నం లక్ష్మికి చెందిన ఇల్లు పాక్షికంగా కూలింది. నిరుపేద కుటుంబానికి చెందిన లక్ష్మి ఇల్లు వర్షం ధాటికి దెబ్బతినడంతో ఉండేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ఐ సందీప్‌రెడ్డి పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక పంపించనున్నట్లు చెప్పారు. మండల కేంద్రంలో మల్లెత్తుల మల్లవ్వ, కనపర్తి ఆంజనేయులు ఇంటి పైకప్పులు పాక్షికంగా కూలిపోగా.. ఆమరగాని మల్లేశంకు చెందిన ఇంటి గోడ కూలిపోయింది. పంచాయతీ కార్యదర్శి పరిశీలించి అధికారులకు నివేదిక పంపించారు.

లోతట్టు ప్రాంతాలపై నిఘా


ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ వద్ద అధికారులు

రామగుండం: భారీ వర్షాలతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ప్రమాదకరస్థాయిలో వరద నీరు వచ్చి చేరుతుండడంతో.. సోమవారం లోతట్టు గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు పంచాయతీరాజ్ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఎల్లంపల్లి, ముర్మూర్, మద్దిర్యాల, పొట్యాల గ్రామాల పరిసరాలను పరిశీలిస్తూ.. లోతట్టు ప్రాంతాల్లో నివాసముంటున్నవారిని అప్రమత్తం చేశారు. ఎంపీడీవో ఎంఏ అలీం, ఎంపీవో వేణుగోపాల్ తదితరులున్నారు.

పంపుసెట్లు గల్లంతు

వరద నీటి ఉధృతితో గోదావరి నది ఒడ్డున ఉన్న ఆరు వ్యవసాయ పంపుసెట్లు(విద్యుత్ మోటార్లు) వరదలో గల్లంతైనట్లు రామగుండం తహసీల్దార్ గెరివేణ కుమారస్వామి తెలిపారు.

శిథిల ఇళ్లలో నివాసముండొద్దు

పెద్దపల్లిరూరల్: వరుసగా కురుస్తున్న వానలకు శిథిలమైన ఇళ్లు కూలిపోయే అవకాశముందని, అలాంటి ఇళ్లలో నివాసముండొద్దని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, టీపీవో శ్రీహరి, మేనేజర్ శివప్రసాద్ సూచించారు. పట్టణంలో శిథిలావస్థకు చేరిన ఇళ్లను గుర్తించి సూచనలు చేశారు.

వరద నీటితో రోడ్డుపై గుంతలు



సుల్తానాబాద్: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. సోమవారం తెల్లవారుజామున సుల్తానాబాద్ నుంచి ఎలిగేడుకు వెళ్లే ముగ్గురు గుంతలో పడి గాయాలపాలైనట్లు స్థానికులు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

టోకెన్ సమ్మె జయప్రదం చేయండి

సుల్తానాబాద్: ఈనెల 9 ,10ల్లో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తోడేటి లావణ్య, కొమరమ్మ, రజిత, స్రవంతి తదితరులున్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఓదెల: రేషన్ కార్డు లేని రైతులు రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి ఏడీఏ శ్రీనాథ్ పేర్కొన్నారు. సోమవారం గుంపుల రైతు వేదికను సందర్శించారు.

అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో..

పెద్దపల్లిరూరల్: రంగంపల్లిలోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అకౌంటెంట్, అసిస్టెంట్ కుక్, నైట్ వాచ్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో మాధవి కోరారు.

పేదలకు అండగా ప్రభుత్వం

పెద్దపల్లిరూరల్: నిరుపేదలు కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు పొందేందుకు వీలుగా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లిలో సోమవారం రూ.1,26,12,000 విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 455 మంది లబ్ధిదారులకు అందజేశారు.

హామీలు అమలు చేయాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని బీజేపీ అసెంబ్లీ ప్రముఖ్ పోల్సాని సంపత్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో బీజేపీ పట్టణ సభ్యత్వం నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణ అధ్యక్షుడు నాగరాజు, శ్రీకాంత్, సదయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నాం

పెద్దపల్లిరూరల్: బ్యాంకు ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) జనరల్ మేనేజర్ రవికుమార్ వర్మ అన్నారు. పెద్దపల్లిలో ఎస్‌బీఐ అగ్రికల్చరల్ కమర్షియల్ బ్యాంకు(ఏసీబీ) శాఖ కార్యాలయాన్ని డీజీఎం బిజయ్‌కుమార్ సాహు, ఆర్ఎం రవీంద్ర కుమార్ సింగ్, పెద్దపల్లి చీఫ్ మేనేజర్ పవన్‌కుమార్‌తో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. పెద్దపల్లి సహకార సంఘం అధ్యక్షుడు నర్సింహరెడ్డి, పెద్దకల్వలకు చెందిన కల్వల రాజేశం, వసంత, దండె నర్సింహరెడ్డిని జీఎం సత్కరించారు.

మహాదేవుడికి ఘన పూజలు

ఆధ్యాత్మికం

రామగుండం: శ్రావణ మాసం ముగింపు, పొలాల అమావాస్యను పురస్కరించుకొని సోమవారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామగుండంలోని శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయ సముదాయంలోని శివాలయం, అబాది రామగుండంలోని శ్రీకాశీవిశ్వేశ్వరాలయం, రాయదండిలోని శ్రీచిలుకల రామేశ్వరాలయాల్లో విశేష పూజలు చేశారు. రామగుండంలోని శివాలయంలో అన్నపూజ నిర్వహించారు.


రామగుండం: శివాలయంలో అన్నపూజ


జూలపల్లి: రాజరాజేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం చేశారు. ఆలయ పూజారి ఉద్దండ నవీన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సుల్తానాబాద్: శివాలయంలో కథ చెబుతున్న పూజారి మహేశ్

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని శివాలయంలో సోమవాసి అమావాస్య పూజలు నిర్వహించారు. రుద్రాభిషేకం, క్షీరాభిషేకం చేశారు. పూజారి మహేశ్, ఆలయ కమిటీ చైర్మన్ అల్లంకి భాగ్యలక్ష్మి-సత్యనారాయణ తదితరులున్నారు.



పెద్దపల్లిరూరల్: బాబోయ్ కుక్కలు అంటూ జనం బెంబేలు పడుతుంటే.. వాటిని పట్టుకుంటామని మున్సిపల్ అధికారులు ప్రకటించారు. అందుకే కాబోలు మమ్మల్ని పట్టుకోండి చూద్దాం అన్నట్టుగా కొన్ని కుక్కలు సమూహంగా మున్సిపల్ కార్యాలయానికే వచ్చి స్వైర విహారం చేశాయి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ఆకుల వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్, సెల్ నం.: 9100902361

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో సోమవారం భక్తుల సందడి అంతంత మాత్రమే ఉంది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	14	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	05	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	02	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	13	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	20	560
నందీశ్వర సూట్స్	04	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	30	448
పార్వతీపురం స్పెషల్	12	672
పార్వతీపురం సాధారణ	21	336

- వేములవాడ

లోకల్ వాయిస్

వరదలు ప్రభుత్వ నిర్లక్ష్యమే..



కాల్వశ్రీరాంపూర్: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో వరదలు, ప్రాణ నష్టాలు ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే జరిగాయి. వర్షాలు వస్తున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినా.. తక్షణమే రక్షణ చర్యలు తీసుకోకపోవడం, సురక్షిత ప్రాంతాలకు తరలించకపోవడంతో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. చాలామంది వరదల వల్ల నిరాశ్రయులయ్యారు. ఆదివారం కాల్వశ్రీరాంపూర్‌లో ఇద్దరు వ్యక్తులు గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. ప్రాణ, ఆస్తుల నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహించి నష్ట పరిహారమందించి ఆదుకోవాలి.

– కట్కూరి సత్యనారాయణరెడ్డి, విశ్రాంత ఉద్యోగి

అనారోగ్యంతో మహిళ మృతి

ఓదెల: పొత్కపల్లి గ్రామానికి చెందిన సిరిశేటి భాగ్యమ్మ(60) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం పొలం పనికి వెళ్లిన భాగ్యమ్మ ఒక్కసారిగా కుప్పకూలింది. తీవ్ర అస్వస్థతకు గురైన భాగ్యమ్మను కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. మృతురాలికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని బండారికుంటకు చెందిన సిటీకేబుల్ విలేకరి పెర్క రమేశ్ కుటుంబానికి విజ్ఞన్న యువసేన సభ్యులు సోమవారం బియ్యం, నగదు అందించారు. విజ్ఞన్న యువసేన వ్యవస్థాపకుడు అల్లం వినోద్‌రెడ్డి సమకూర్చిన బియ్యాన్ని కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్, పోతని పురుషోత్తం, నాయకులు శ్రీనివాస్, చంద్రగిరి రవి, అహ్మద్ తదితరులు అందజేశారు.

కేశనపల్లిలో వైద్యశిబిరం

ముత్తారం: కేశనపల్లిలో సోమవారం ప్రభుత్వ వైద్యుడు అమరేందర్‌రావు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సదానందం ప్రారంభించారు. 86 మందికి వైద్య పరీక్షలు చేశారు. 18 మంది రక్త నమూనాలు సేకరించారు. కార్యదర్శి రాజేందర్, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

ముత్తారం: ముత్తారంలోని ప్రభుత్వ ఆస్పత్రిని సోమవారం అడిషనల్ డీఎంహెచ్‌వో ప్రసన్న, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి కిరణ్, జిల్లా మదర్ అండ్ చైల్డ్ హెల్త్ కేర్ ప్రోగ్రాం అధికారి వాణిశ్రీ తనిఖీ చేశారు.

నేత్రదానంపై అవగాహన

ఫెర్టిలైజర్‌సిటీ: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈశ్వర కృప వృద్ధాశ్రమ అధ్యక్షుడు పీటీ స్వామి మరణానంతరం దేహదానానికి ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి బోడవరపు లింగమూర్తి చొరవతో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అవగాహన కల్పించగా.. 25 మంది వృద్ధులు అవయవదానంతోపాటు దేహదానానికి ముందుకొచ్చారు. ఈశ్వర కృప డైరెక్టర్లు మాధవరెడ్డి, గీతాదేవి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు రఘుపతి బాలయ్య, నరసింహచారి పాల్గొన్నారు.

బొగ్గుబాయి

ఆర్జీ–3లో 99 శాతం బొగ్గు ఉత్పత్తి

రామగిరి: ఆగస్టు నెలలో ఆర్జీ–3లో 99 శాతం, ఏపీఏలో 63 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు సోమవారం ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు నెలలో ఆర్జీ–3లో నిర్దేశించిన 4.19లక్షల టన్నులకు గాను 4.15లక్షల టన్నులు 99 శాతం బొగ్గు ఉత్పత్తి, 69 శాతం మట్టి తీయడం , 5.47లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందన్నారు. ఏపీఏ గనిలో ఆగస్టు నెలలో నిర్దేశించిన 0.17లక్షల టన్నులకు గాను 0.11లక్షల టన్నులు 63 శాతం బొగ్గు ఉత్పత్తి, 0.23లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగిందని అన్నారు.

లింగాపూర్ గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

రామగుండం: సింగరేణి ప్రభావిత గ్రామమైన లింగాపూర్‌ను దత్తత తీసుకొని సమూల అభివృద్ధికి పాటుపడాలని కోరుతూ సోమవారం ఆర్జీ–1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్‌కు గ్రామ సామాజిక కార్యకర్త నిమ్మరాజుల రవి వినతిపత్రం అందజేశారు.

క్రీడాపోటీల నిర్వహణకు కమిటీ ఏర్పాటు

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 2024–25 సంవత్సరానికి వివిధ క్రీడాపోటీల నిర్వహణకు నూతన కార్యవర్గ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా జీఎం నరేంద్ర సుధాకర్‌రావు, ఉపాధ్యక్షుడిగా ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్‌గా పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శిగా వి.సునీల్‌ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పర్స శ్రీనివాస్, కోఆర్డినేటర్‌గా కె.వి.నరసింహరెడ్డి కొనసాగనున్నారని తెలిపారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ధర్మారం: మండల కేంద్రంలో ఓ వ్యక్తి సెల్‌ఫోన్ పోగొట్టుకోగా.. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని సోమవారం అప్పగించారు. ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన ఉప్పులేటి శ్రీకాంత్ గత నెల 21న ధర్మారంలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. అనంతరం ధర్మారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్‌ను కనుగొని బాధితుడికి అప్పగించినట్లు ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.